క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌ హయాంలో అధిక నిధులు



పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్‌ సుజాత

మెట్‌పల్లి: బీఆర్‌ఎస్‌ హయాంలోనే మున్సిపాలిటీకి అధిక నిధులు మంజూరవుతున్నాయని చైర్‌పర్సన్‌ రాణవేని సుజాత అన్నారు. పట్టణంలోని 3,7,8,16 వార్డుల్లో సుమారు రూ.50లక్షలతో నిర్మించే సీసీరోడ్ల పనులను శుక్రవారం చైర్‌పర్సన్‌ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ప్రత్యేకంగా రూ.50కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం..ఇటీవల మరో రూ.10 కోట్లను కేటాయించిందన్నారు. ఈ నిధులతో అన్ని వార్డుల్లో రహదారులు, డ్రైనేజీలను అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమాల్లో కమిషనర్‌ జగదీశ్వర్‌గౌడ్‌, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్‌ కార్యాలయం ఎదుట కార్మికుల ఆందోళన



ధర్నా చేస్తున్న మున్సిపల్‌ కార్మికులు

మెట్‌పల్లి: పట్టణంలోని మున్సిపల్‌ కార్యాలయం ఎదుట శుక్రవారం పారిశుధ్య కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతో పాటు పీఆర్‌సీని అమలు చేయాలన్నారు. అలాగే జనాభాకు అనుగుణంగా సిబ్బంది సంఖ్యను పెంచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌ చేశారు. అనంతరం మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఉస్మాన్‌తో పాటు బర్ల లక్ష్మణ్‌, పెద్ద పోచయ్య, మధురమ్మ, సాయిలు, శ్రీకాంత్‌, అంజయ్య, పోచయ్య తదితరులున్నారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



బస్‌పాస్‌లు పంపిణీ చేస్తున్న మేనేజర్‌

జగిత్యాలరూరల్‌: ప్రజలు ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్‌ వెంకటనర్సప్ప అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్‌ మండలం పొరండ్లలో దివ్యాంగులకు ఉచితంగా బస్‌పాస్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులో ప్రయాణం ఎంతో సురక్షితమని, ప్రజలు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల సౌకర్యం కోసం ఆర్టీసీ ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ పొగళ్ల సంధ్యారాణి, పంచాయతీ సెక్రటరీ కిరిటీ, కారోబార్‌ రాజిరెడ్డి పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు ట్రేడ్‌ లైసెన్స్‌ కలిగి ఉండాలి

జగిత్యాల: ట్రేడ్‌ లైసెన్స్‌ ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ట్రేడ్‌లైసెన్స్‌ లేనిచో పురపాలక చట్టం 2019 ప్రకారం జరిమానా విధించి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే వ్యాపారులు షాపుల ముందు చెత్త పడేయవద్దని, మున్సిపల్‌ వాహనాల్లోనే వేయాలన్నారు. తడి, పొడి చెత్త వేరు చేయాలని సూచించారు. వ్యాపారులు సహకరించాలని కోరారు.

కమిషనర్‌కు సన్మానం

రాయికల్‌: ఉత్తమ మున్సిపల్‌ కమిషనర్‌గా మంత్రి కొప్పుల ఈశ్వర్‌ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న కమిషనర్‌ గంగుల సంతోష్‌కుమార్‌ను శుక్రవారం మున్సిపల్‌ చైర్మన్‌ మోర హన్మండ్లు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్‌ చైర్మన్‌ గండ్ర రమాదేవి, ఏఎంసీ చైర్‌పర్సన్‌ మారంపల్లి రాణి, కౌన్సిలర్లు మహేశ్‌గౌడ్‌, సాయికుమార్‌, మహేందర్‌, మ్యాకల కాంతారావు, తురగ శ్రీధర్‌రెడ్డి, శ్రీరాముల సువర్ణ పాల్గొన్నారు.

ఎంపీ ల్యాడ్స్‌ నిధులు మంజూరు

మల్లాపూర్‌: మండలంలోని పాతదాంరాజ్‌పల్లి, గుండంపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఎంపీ ల్యాడ్స్‌ నుంచి నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్‌ పత్రాలను బీజేపీ నాయకులు ఆయా గ్రామాల వీడీసీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమాల్లో నాయకులు సాంబారి ప్రభాకర్‌, సత్యనారాయణగౌడ్‌, సదాశివ్‌, మల్లేష్‌, సాయి తదితరులున్నారు.

సర్దార్‌ సర్వాయి పాపన్న గౌడ్‌ జయంతి

సర్దార్‌ సర్వాయి పాపన్న గౌడ్‌ జయంతి వేడుకలు శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జగిత్యాల జిల్లా కేంద్రం, అర్బన్‌,రూరల్‌ మండలాలు, కోరుట్ల, ధర్మపురి, నియోజకవర్గ కేంద్రాలు, మెట్‌పల్లి, రాయికల్‌ పట్టణాలు, అన్ని మండల కేంద్రాలు, గ్రామాల్లో సర్వాయి పాపన్న గౌడ్‌ విగ్రహాలకు, చిత్రపటాలకు నివాళులు అర్పించారు. జెండాలు ఎగురవేసి, కేక్‌ కట్‌ చేసి సంబురాలు జరుపుకున్నారు. బడుగు బలహీన వర్గాల కోసం సర్వాయిపాపన్న చేసిన సేవలను నాయకులు కొనియాడారు. కార్యక్రమాల్లో గౌడ కులస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్‌



మెట్‌పల్లిలో నివాళి అర్పిస్తున్న నాయకులు



కోరుట్లలో నివాళి అర్పిస్తున్న నాయకులు



రాయికల్‌లో..



జగిత్యాల రూరల్‌ మండలం కల్లెడలో..



ధర్మపురిలో నివాళి అర్పిస్తున్న నాయకులు



ఇబ్రహీంపట్నంలో సర్వాయి పాపన్న విగ్రహానికి నాయకుల నివాళి

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరిక

• చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌



ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరుతున్న యువకులు

మల్యాల: అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌ పార్టీలో యువకులు చేరుతున్నారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌ అన్నారు. మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు శుక్రవారం ఎమ్మెల్యే రవిశంకర్‌ సమక్షంలో క్యాంపు కార్యాలయంలో యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి యువకులను ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్‌, మాజీ సర్పంచ్‌ రౌతు రవివర్మ పాక్స్‌ చైర్మన్‌ ముత్యాల రాంలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువత స్టార్టప్‌లను ప్రారంభించాలి



అంబులెన్స్‌ ప్రారంభిస్తున్న డాక్టర్‌ వికాస్‌ దంపతులు

మేడిపల్లి: గ్రామాల్లో యువత స్టార్టప్‌లను ప్రారంభించాలని ప్రముఖ రేడియాలజిస్ట్‌ డాక్టర్‌ చెన్నమనేని వికాస్‌ డాక్టర్‌ దీప దంపతులు అన్నారు. భీమారం మండలం గోవిందారం గ్రామానికి శుక్రవారం ఉచిత అంబులెన్స్‌ అందించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్‌ వికాస్‌ మాట్లాడుతూ ఆపద సమయంలో అంబులెన్స్‌ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. గ్రామాలు అభివృద్ధి జరగాలంటే కులమత రాజకీయాలకతీతంగా యువత సోదరభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. గ్రామాల్లో యువత స్టార్టప్‌లను ప్రారంభించాలని అందుకోసం తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో గోవిందారం గ్రామ సర్పంచ్‌ కరండ్ల మధుకర్‌, ఉప సర్పంచ్‌ చిన్న రాజు దశరథం, ఆయా గ్రామాల సర్పంచులు లచ్చ నాయక్‌, లక్ష్మీ నర్సయ్య, చారి, గంగారం, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రతిమ ఫౌండేషన్‌ ప్రతినిధులు పాల్గొన్నారు.

నిరుపేదల కోసమే సంక్షేమ పథకాలు

• ఎమ్మెల్యే సంజయ్‌ కుమార్‌



పార్టీలో చేరుతున్న వారికి కండువా కప్పుతున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌

జగిత్యాలరూరల్‌: ప్రభుత్వం నిరుపేదల కోసమే సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ అన్నారు. శుక్రవారం జగిత్యాల రూరల్‌, అర్బన్‌ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్‌ చెక్కులు, కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి నిరంతరం పనిచేస్తోందన్నారు. సీఎం కేసీఆర్‌ తెలంగాణ సాధించిన తర్వాత నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టడంతో ప్రజలంతా ఆనందంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ములాసపు లక్ష్మి, జెడ్పీటీసీ మహేశ్‌, రైతుబంధు కన్వీనర్‌ నక్కల రవీందర్‌రెడ్డి, దావ సురేశ్‌, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూసే పార్టీలోకి...

ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి ఇతర పార్టీల నాయకులు పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్‌ కార్యాలయంలో లక్ష్మీపూర్‌ గ్రామానికి చెందిన కాంగ్రెస్‌ నాయకులు రత్నాకర్‌రెడ్డి, నాతర్ల శ్రీనివాస్‌, నక్క శ్రీనివాస్‌, 30 మంది నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు.

నిధులు మంజూరు చేయాలి

జగిత్యాల: గంగపుత్ర సంఘం భవనానికి నిధులు మంజూరు చేయాలని శుక్రవారం వాణీనగర్‌ గంగపుత్ర సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. సంఘ భవనానికి నిధులు లేకపోవడంతో ఇబ్బందికరంగా ఉందన్నారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే రూ.5 లక్షల నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌ రాజ్‌కుమార్‌, ఎఫ్‌సీఎస్‌ చైర్మన్‌ అంజయ్య, నాయకులు శంకర్‌, దేవేందర్‌, రాజేశం పాల్గొన్నారు.

ప్రభుత్వ హామీలు నెరవేర్చాలని బీజేపీ ధర్నా



కోరుట్లలో ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

కోరుట్ల: ఎన్నికల సమయంలో బీఆర్‌ఎస్‌ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్‌ చేస్తూ శుక్రవారం బీజేపీ నాయకులు అంబేద్కర్‌ చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో చేపట్టారు. పట్టణంలోని మినీ ట్యాంక్‌ బండ్‌ ప్రారంభానికి నోచుకోక నిధులు దుర్వినియోగం అయ్యాయని, ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలు మరమ్మతులు చేపట్టలేదని, పేదలకు డబుల్‌ బెడ్‌రూం ఇండ్లు, కొత్త రేషన్‌ కార్డులు అందలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక తుంగలో తొక్కిందని నాయకులు ఆరోపించారు. కార్యక్రమంలో బీజేపి రాష్ట్ర నాయకురాలు జేయన్‌ సునీతదేవి, పట్టణ అధ్యక్షుడు దాసరి రాజశేఖర్‌, జిల్లా కార్యదర్శి శీలం వేణు, కౌన్సిలర్లు పెండెం గణేష్‌, నరేష్‌, యాదగిరి బాబు, యూసుఫ్‌నగర్‌ సర్పంచ్‌ గుగ్గిళ్ల తుక్కారాం గౌడ్‌, పాల్గొన్నారు.

ధర్మపురిలో..

ధర్మపురి: ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ ధర్మపురి పట్టణంలో శుక్రవారం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. స్థానిక అంబేద్కర్‌ విగ్రహం నుంచి భారీ ర్యాలీగా తహసీల్దార్‌ కార్యాలయం వరకు వెళ్లి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం బీఆర్‌ఎస్‌ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌ సరఫరా నిలిపివేత

జగిత్యాలరూరల్‌: జగిత్యాల రూరల్‌ మండలం పొరండ్ల, లక్ష్మీపూర్‌ సబ్‌స్టేషన్లలో పరిధిలోని పొరండ్ల, బాలపల్లి, కన్నాపూర్‌, హన్మాజీపేట, కండ్లపల్లి, లక్ష్మీపూర్‌, జాబితాపూర్‌, తిమ్మాపూర్‌, ధర్మారం గ్రామాల్లో నివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సుందర్‌ తెలిపారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని గోధూర్‌, యామాపూర్‌, వేములకుర్తి సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్‌ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సతీశ్‌ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

సామాజిక తనిఖీ ప్రజావేదిక

జగిత్యాలరూరల్‌: జగిత్యాల మండల పరిషత్‌ కార్యాలయంలో జాతీయ మహాత్మగాంధీ పథకం కింద చేపట్టిన పనులపై 13వ సామాజిక తనిఖీ ప్రజావేదిక శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శైలజరాణి తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

రాయికల్‌: మండలంలోని ఇటిక్యాల మోడల్‌స్కూల్‌లో గంటల ప్రాతిపదికన పనిచేయడానికి టీచర్‌ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్‌ శ్రీధర్‌ శుక్రవారం తెలిపారు. పీజీటీ కెమిస్ట్రీ, ఏకానమిక్స్‌లో ఖాళీగా ఉన్నాయని, సంబంధిత సబ్జెక్ట్‌లో పీజీ, బీఈడీ పూర్తిచేసిన అభ్యర్థులు ఈనెల 22 లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నియామకం

కథలాపూర్‌: మండలంలోని పోతారం గ్రామానికి చెందిన పులి హరిప్రసాద్‌ను కాంగ్రెస్‌ పార్టీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఆ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్‌ శుక్రవారం నియమించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో హరిప్రసాద్‌కు నియామక పత్రం అందించి శాలువాతో సన్మానించారు. తన నియామకానికి కృషిచేసిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్‌కు హరిప్రసాద్‌ కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధ్యాయుల ధర్నా విజయవంతం చేయాలి



ధర్నా ప్రతులు అందజేస్తున్న తపస్‌ నాయకులు

మెట్‌పల్లి రూరల్‌: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 21న హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని తపస్‌ జిల్లా అధ్యక్షుడు దేవయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లింబాద్రి అన్నారు. తపస్‌ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌ వద్ద ధర్నా చేపడుతామని తెలిపారు. జీవో 317 బాధితులకు న్యాయం చేయడం, సీపీఎస్‌ విధానాన్ని రద్దు చేయడం, పాత పెన్షన్‌ విధానాన్ని పునరుద్ధరించడం, పాఠశాల్లో దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడం వంటి సమస్యలపై పోరాడతామని పోరాడతమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు నర్సాగౌడ్‌, శివప్రసాద్‌ పాల్గొన్నారు.

మహా ధర్నా పోస్టర్‌ ఆవిష్కరణ

కొండగట్టు: కొడిమ్యాల మండలంలోని కేజీబీవీలో ఉపాధ్యాయుల సమస్యలపై ధర్నా పోస్టర్‌ను శుక్రవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. తపస్‌ రాష్ట్ర కార్యదర్శి వీరమల్ల వెంకటరమణ రావు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఈనెల 21న నిర్వహించనున్న ధర్నాలో ఉపాధ్యాయులు భారీగా పాల్గొని విజయవంతం చేయలన్నారు కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శులు నాంపెల్లి మల్లేశం, గోనెపల్లి శ్రీనివాస్‌ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మూమ్మడి హరిక్రిష్ణ,ఏనుగు ఆదిరెడ్డి పాల్గొన్నారు

ప్రధాని దిష్టిబొమ్మ దహనం



మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

రాయికల్‌: ప్రధాని నరేంద్రమోడీ దిష్టిబొమ్మను శుక్రవారం బీఆర్‌ఎస్‌ నాయకులు రాయికల్‌లోని గాంధీచౌక్‌ వద్ద దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్‌ మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌ పార్టీలకతీతంగా ప్రవేశపెడుతున్న పథకాలను చూసి ఓర్వలేక బీజేపీ పార్టీ నాయకులు దిష్టిబొమ్మను దహనం చేయడం వారి అవివేకానికి నిదర్శమని, దీనికి నిరసనగా ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, జెడ్పీటీసీ జాదవ్‌ అశ్విని, మున్సిపల్‌ చైర్మన్‌ మోర హన్మండ్లు, మార్కెట్‌ కమిటీ చైర్‌పర్సన్‌ మారంపల్లి రాణి, సింగిల్‌ విండో చైర్మన్‌ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కమీషన్ల కోసమే ప్రభుత్వ పథకాలు



రోడ్డుపై బైఠాయించిన బీజేపీ నాయకులు

జగిత్యాలటౌన్‌: బీఆర్‌ఎస్‌ నాయకుల కమీషన్ల కోసమే రాష్ట్రప్రభుత్వం పలు పథకాలు చేపడుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి విమర్శించారు. వీటిద్వారా ప్రజలకు ఎలాంటి లబ్ధి చేకూరడం లేదన్నారు. బీసీబంధు, దళితబంధు, గృహలక్ష్మితోపాటు అర్హులైన పేదలందరికీకి డబుల్‌బెడ్రూమ్‌ ఇళ్ల కేటాయించాలనే డిమాండ్‌తో శుక్రవారం స్థానిక తహసీల్‌ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. శ్రావణి మాట్లాడారు. పన్నాల తిరుపతిరెడ్డి, అనుమల్ల కృష్ణహరి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

'ఎమ్మెల్యేను విమర్శించే హక్కు శ్రావణికి లేదు'

రాయికల్‌: నిరుపేదల అభివృద్ధికి పాటుపడే ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను విమర్శించే నైతిక హక్కు బీజేపీకి చెందిన భోగ శ్రావణికి లేదని మున్సిపల్‌ చైర్మన్‌ మోర హన్మండ్లు అన్నారు. శుక్రవారం రాయికల్‌లో మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల్లో ఎమ్మెల్యే పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని, దీనిని చూసి ఓర్వలేక రాజకీయ పబ్బం గడుపుకునేందుకు భోగ శ్రావణి ఆరోపణలు చేయడం ఆమె అవివేకానికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లావుడ్య సంధ్యారాణి, జెడ్పీటీసీ జాదవ్‌ అశ్విని, మార్కెట్‌ చైర్మన్‌ రాణి, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు కోల శ్రీనివాస్‌, సింగిల్‌ విండో చైర్మన్‌ ఏనుగు మల్లారెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌ పోటీల్లో కోరుట్ల విద్యార్థుల ప్రతిభ

కోరుట్ల: పట్టణంలోని కోరుట్ల పబ్లిక్‌ స్కూల్‌ విద్యార్థులు అథ్లెటిక్స్‌ పోటీల్లో ప్రతిభ చాటారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానందా మినీ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌.600, 800, 1500 రన్నింగ్‌ పోటీల్లో విద్యార్థులు పాల్గొని చక్కని ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్‌ జి. వెంకటేశ్‌ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

బీఎల్‌వోలతో తహసీల్దార్‌ సమావేశం

కోరుట్ల రూరల్‌: స్థానిక మండల పరిషత్‌ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్‌ కిషన్‌ గ్రామాల బూత్‌ లెవల్‌ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలను బీఎల్‌వోలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్‌ జగదీశ్వర్‌ రావు,ఆర్‌ఐలు భూమేశ్‌, రాజారాం,బీఎల్‌వోలు పాల్గొన్నారు.

గృహలక్ష్మి సర్వే పరిశీలన

మల్లాపూర్‌: మండలంలోని ముత్యంపేట,కుస్తాపూర్‌, రత్నాపూర్‌ గ్రామాల్లో శుక్రవారం తహసీల్దార్‌ వీర్‌సింగ్‌ పర్యటించి గృహలక్ష్మి సర్వేను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పోలింగ్‌ స్టేషన్లను పరిశీలించి ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైస్‌ ఎంపీపీ నాగేశ్‌ సర్పంచ్‌లు కృష్ణవేణి, లక్ష్మీ, అనూష, ఎంపీటీసీ ముత్తమ్మ, ఆర్‌ఐ సురేశ్‌ పాల్గొన్నారు.

మన భవిష్యత్తును నిర్ణయించేది ఓటు హక్కు

సారంగాపూర్‌: మన భవిష్యత్తును నిర్ణయించేది ఓటు హక్కు అని సారంగాపూర్‌ తహసీల్దార్‌ తాఫాజుల్లా హుసేన్‌, జూనియర్‌ కళాశాల ప్రిన్సిపాల్‌ కొంక వేణు పేర్కొన్నారు. శుక్రవారం సారంగాపూర్‌ లో జూనియర్‌ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిపి అధికారులు, అధ్యాపకులు, ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ మంలో ఎంపీపీ కోల జమున, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడురాజేందర్‌రెడ్డి, ఆర్‌ఐలు భాస్కర్‌ రావు, కృష్ణ, హెచ్‌ఎం వేణుగోపాల్‌ పాల్గొన్నారు.

విద్యార్థుల ర్యాలీ

కథలాపూర్‌: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్‌ కళాశాల విద్యార్థులు శుక్రవారం ఓటర్‌ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జూనియర్‌ కళాశాల నుంచి బస్టాండ్‌ వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి బస్టాండ్‌ వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. 18 ఏళ్లు నిండినవారందరూ ఓటరుగా నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ ముంతాజిబొద్దీన్‌, ప్రిన్సిపాల్‌ రహమాన్‌, ఆర్‌ఐ నాగేశ్‌, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ పనులు త్వరగా పూర్తి చేయాలి

మల్లాపూర్‌: మండలంలోని వేంపల్లి-వెంకట్రావుపేట గంగగౌరీశ్వర ఆలయం పనులు త్వరగా పూర్తి చేయాలని బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆలయాన్ని బీజేపీ నాయకులు సందర్శించి మాట్లాడారు. ఆలయ నిర్మాణ పనులు ప్రారంభమై ఎనిమిదేళ్లు అవుతున్న పనులు పూర్తికాకపోవడం సరికాదన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అశోక్‌, ప్రశాంత్‌, దివాకర్‌, నరేష్‌,తిరుపతి, శ్రీనివాస్‌, సురేష్‌, గణేశ్‌ పాల్గొన్నారు.

నిధుల ఖర్చుపై కమిషనర్‌ కు ఫిర్యాదు

ధర్మపురి : అభివృద్ధి పనుల కోసం కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో ఖర్చు చేయక జాప్యం చేసారని కోఆప్షన్‌ సభ్యుడు లప్పాల వసంత్‌ శుక్రవారం మున్సిపల్‌ కమిషనర్‌ రమేశ్‌కు ఫిర్యాదు చేసాడు. ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కౌన్సిలర్‌కు రూ.10 లక్షల చొప్పున కేటాయించారని, 11వ వార్డులో మాత్రం అభివృద్ధి పనులు జరగలేదని, రూ.10 లక్షల్లో 1.5 లక్షలు ఖర్చు చేయగా, మిగిలిన 8.5 లక్షలు ఉన్నాయని, వెంటనే కౌన్సిలర్‌ జక్కు పద్మ నిధులతో డ్రైనేజీ, సీసీరోడ్లు పూర్తి చేయాలని వినతిపత్రం ఇచ్చాడు.

సీఎం కేసీఆర్‌ చిత్రపటానికి క్షీరాభిషేకం

గొల్లపల్లి(పెగడపల్లి): మండలంలోని నంచర్ల సహకార సంఘం పరిధిలోని బీఆర్‌ఎస్‌ నాయకులు, రైతులు సీఎం కేసీఆర్‌, మంత్రి కొప్పుల ఈశ్వర్‌ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. సంఘం పరిధిలోని 141 మందికి రైతులకు రూ.89 లక్షల రుణమాఫీ అయ్యిందని పీఏసీఎస్‌ చైర్మన్‌ వేణు గోపాల్‌ తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ చైర్మన్‌ భాస్కర్‌ రెడ్డి, ఆర్‌బీఎస్‌ చైర్మన్‌ నరేంద్రరెడ్డి, సురేందర్‌ రావు. బీఆర్‌ఎస్‌ నాయకులు పాల్గొన్నారు.

5కే రన్‌ విజయవంతం చేయాలి

కోరుట్ల: పట్టణంలో శనివారం నిర్వహించే 5కే రన్‌ విజయవంతం చేయాలని ఆర్డీవో ఎస్‌. రాజేశ్వర్‌ శుక్రవారం తెలిపారు. ఓటరు నమోదు, ఓటింగ్‌ భాగస్వామ్యం,అవగాహన పెంపుదలలో భాగంగా నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే థీంతో ఈ 5కే రన్‌ నిర్వహిస్తున్నామన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు, యువకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు,ఈ 5కే రన్‌లో పాల్గొని విజయవంతం చేయాలని ఆర్డీవో కోరారు.

ధర్మపురి: తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో శనివారం నిర్వహించనున్న 5 కే రన్‌ విజయవంతం చేయాలని మున్సిపల్‌ కమిషనర్‌ రమేశ్‌ తెలిపారు. యువతీ, యువకులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కమిషనర్‌ కోరారు.

ప్రహరీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

రాయికల్‌: ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి ఆర్టీసీ బస్సు ప్రహరీని ఢీకొట్టడంతో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల డిపోకు చెందిన (టీఎస్‌ 21 టీ 5566) ఆర్టీసీ బస్సు శుక్రవారం బోర్నపల్లి గ్రామానికి వెళ్తుండగా మండలంలోని రామాజీపేటలో ఎదురుగా ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి నల్ల మల్లారెడ్డికి చెందిన ఇంటి ప్రహరీని ఢీకొట్టింది. డ్రైవర్‌ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పిందని ప్రయాణికులు తెలిపారు.

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

జగిత్యాలటౌన్‌: రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజాసంఘాల జేఏసీ వర్కింగ్‌ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్‌ సీఎం కేసీఆర్‌ను కోరారు. ఈనెల 20న హైదరాబాద్‌ ఇందిరాపార్క్‌లో నిర్వహించతలపెట్టిన సదస్సు పోస్టర్‌ను శుక్రవారం జగిత్యాలలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్‌ గుండేటి అయిలయ్యయాదవ్‌, నాయకులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జగిత్యాల జిల్లా :
9951602934, 9000308905
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్‌ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్‌, ACO - 7997958214
జగిత్యాల : రాజమల్లేశ్‌ - 9392460005
ధర్మపురి : వెంకటేష్‌ - 8008019205
కోరుట్ల : సురేశ్‌ - 7997958210
టోల్‌ ఫ్రీ నెం. : 1800 425 9899